# ఉజ్వల భవితకు ప్రాథమిక విద్యే పునాది

**జూలై 26 తరువాయి**

**అధ్యాయం -4**

- పాఠశాల, ఉపాధ్యాయుల విధులు

**సెక్షన్ 12**

- N2, N3, N4 పాఠశాలలతో పాటు ప్లే స్కూల్స్ లో కూడా స్థానికంగా ఉండే 2(డి), 2(ఇ) కేటగిరీ అభ్యర్థులకు 25 శాతం సీట్లను ఉచితంగా కేటాయించాలి.
- ప్రభుత్వం ఫీజు రీయంబర్స్‌మెంట్ ఇస్తుంది
- ఎన్4 పాఠశాల ప్రభుత్వ స్థలంలో ఏర్పాటు చేసిన, ప్రభుత్వం నుంచి సబ్సిడీ వంటి వాటిని పొంది ఉన్న వారికి ఫీజు రియంబర్స్‌మెంట్ సౌకర్యం వర్తించదు. కానీ 25 శాతం సీట్లను ఉచితంగా అందించాలి.

**సెక్షన్ 13**

- ప్రవేశ పరీక్ష నిర్వహించరాదు
- మొదటిసారి నిర్వహిస్తే - రూ. 25,000 జరిమానా, మళ్లీమళ్లీ కొనసాగిస్తే ప్రతిసారి రూ. 50,000 జరిమానా
- డొనేషన్ వసూలు చేస్తే వసూలు చేసిన దానికి 10 రెట్లు జరిమానా విధించాలి

**సెక్షన్ 14**

- జనన ధ్రువీకరణ పత్రం లేదని అడ్మిషన్ నిరాకరించరాదు. తగిన అవకాశాలు కల్పించాలి
- 1886 జనన-మరణ రిజిస్ట్రార్ కార్యాలయం నుంచి డాక్టర్ / ఏఎన్ఎం ఇచ్చిన సర్టిఫికెట్
- అంగన్వాడి పాఠశాలలో నమోదు చేసినది
- తల్లిదండ్రుల ధ్రువీకరణ పత్రం
- 6 నెలల వరకు సర్టిఫికెట్‌కు అవకాశం

**సెక్షన్ 15**

- పాఠశాల అడ్మిషన్ సమయం పొడిగించి ముగిసిపోయిన తరువాత విద్యార్థి అడ్మిషన్‌కి వచ్చాడనే కారణంతో తిరస్కరించకుండా అవకాశాన్ని కల్పించాలి.
- సాధారణ అడ్మిషన్ సమయం జూన్ 12 - ఆగస్ట్ 31 వరకు పొడిగించిన సమయం సెప్టెంబర్ 1 నుంచి మూడు నెలలు

**సెక్షన్ 16**

- ప్రాథమిక విద్య పూర్తికాకుండా విద్యార్థిని బయటకు పంపేయడం కాని, అదే తరగతిలో కొనసాగించడం కాని, వెనుక తరగతిలో వేయడం కాని చేయరాదు

**సెక్షన్ 17**

- విద్యార్థిని శారీరక, మానసిక వేధింపులకు గురిచేయరాదు

**సెక్షన్ 18**

- N4 పాఠశాలలు
- స్కూల్ సొసైటీస్ రిజిస్ట్రేషన్ యాక్ట్-1860 ని అనుసరించి ప్రైవేట్ పాఠశాలలు ఏర్పాటు చేసుకోవచ్చు
- ఈ చట్టం అమలు తరువాత ఏర్పాటు చేసే ప్రతి N4 పాఠశాల తప్పని సరిగా గుర్తింపును పొంది ఉండాలి. ఇది లేకపోయినా ప్రమాణాలు పాటించకపోయినా ముందుగా యాజమాన్యానికి నోటీస్ ఇవ్వాలి. సమాధానం కోసం 30 రోజులు సమయం ఇవ్వాలి. అనంతరం పాఠశాలపై చర్య తీసుకునేటప్పుడు పిల్లలను సమీప పాఠశాలలకు ట్రాన్స్‌ఫర్ చేసి అప్పుడు చర్య తీసుకోవాలి.
- పాఠశాల గుర్తింపు రద్దు తరువాత పాఠశాలను తెరిస్తే లక్ష రూపాయలు జరిమానా కొనసాగిస్తే రోజుకు రూ. 10,000 చొప్పున జరిమానా విధించాలి.

**సెక్షన్ 19**

- ఈ చట్టం అమలుకు ముందున్న N4 పాఠశాలలకు '3 సం.లలో' తగిన ప్రమాణాలను పాటించడానికి సమయం ఇచ్చారు. లేకపోతే సెక్షన్ 18 విధంగానే జరిమానా విధిస్తారు

**సెక్షన్ 20**

- షెడ్యూల్‌ను సవరించే అధికారం కేంద్రాలకు మాత్రమే ఉంది

**సెక్షన్ 21**

- పాఠశాల యాజమాన్య కమిటీ - N4 ఎస్ఎంసీ మినహాయింపు
- ఎస్ఎంసీ - 3/4 వంతు తల్లిదండ్రులు ఉండాలి
- ఒక భాగం స్థానిక అధికారులు, ఉపాధ్యాయులు ఉంటారు
- మొత్తం ఎస్ఎంసీలో మహిళలు 50 శాతం.
- ఉపాధ్యాయుల సమస్యల తొలి పరిష్కార వేదిక - ఎస్ఎంసీ

**సెక్షన్ 22**

- ప్రభుత్వం విడుదల చేసే నిధులకు ప్రాతిపదికగా ఎస్ఎంసీ అభివృద్ధి ప్రణాళిక ఉండాలి.

**సెక్షన్ 23**

- ఉపాధ్యాయ నియామక నోటిఫికేషన్
- ఎన్‌సీటీఈ నిర్ణయించిన అర్హతలకు అనుగుణంగా నోటిఫికేషన్ విడుదల చేస్తారు

**సెక్షన్ 24 - ఉపాధ్యాయ విధులు**

- ఉపాధ్యాయుడు ప్రార్థన అనంతరం వచ్చినప్పుడు హాఫ్ డే లీవ్ నమోదు చేయాలి
- ఉపాధ్యాయుడు విధి నిర్వహణలో సక్రమంగా లేడని భావిస్తే వెంటనే సస్పెండ్ చేయకుండా తగిన వివరణలతో ఒక అవకాశాన్ని ఇవ్వాలి.

**సెక్షన్ 25**

- ఈ చట్టం అమలు తరువాత 6 నెలల లోపు ఉపాధ్యాయ విద్యార్థి నిష్పత్తి అనుసరించడానికి అన్ని ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలి

**సెక్షన్ 26**

- పాఠశాల నియామక అథారిటీ కేటాయించిన మొత్తం పోస్టుల్లో 10 శాతం ఖాళీలు మించకుండా చూసుకోవాలి

**సెక్షన్ 27**

- విద్యేతర విధులు
- ఎన్నికలు, జనాభా లెక్కలు, ప్రకృతి వి పత్తులకు మాత్రమే వినియోగించాలి

**సెక్షన్ 28**

- ప్రభుత్వ ఉపాధ్యాయులు తమకు తాము ప్రైవేట్ బోధనను చేపట్టకూడదు
- 1952 - 53 మొదలియార్ కమిషన్ ఈ విషయాన్ని ప్రస్తావించింది




**అధ్యాయం - 5**

**ప్రణాళిక - (ఎన్‌సీఎఫ్) - అభివృద్ధి, మూల్యాంకనం ప్రాథమిక విద్యను పూర్తిచేయడం**

సెక్షన్ 29

- ఎన్‌సీఈఆర్‌టీ, ఎస్‌సీఈఆర్‌టీ ప్రణాళిక అభివృద్ధి, మూల్యాంకనం చేపడతాయి
- అందువల్ల వీటిని కేంద్ర, రాష్ట్ర అకడమిక్ అథారిటీ అంటారు

**సెక్షన్ 30**

- విద్యార్థి తన ప్రాథమిక విద్య పూర్తి చేసుకోవడానికి ఎటువంటి బోర్డ్ పరీక్షలో ఉత్తీర్ణత చెందాల్సిన అవసరం లేదు
- 1971లో నాన్ డిటెన్షన్ విధానాన్ని ప్రకటించారు

**అధ్యాయం -6**

- శిశు హక్కుల పరిరక్షణ, విద్యాహక్కు పర్యవేక్షణ

**సెక్షన్ 31**

- పర్యవేక్షణ బాధ్యతలు ఎన్‌సీపీసీఆర్, ఎస్‌సీపీసీఆర్ లది

**సెక్షన్ 32**

- విద్యార్థి తన ఏ ఇతర హక్కులకు భంగం కలిగినా స్థానిక అధికారికి ఫిర్యాదు చేసినప్పుడు '90 రోజుల్లో' పరిష్కరించాలి లేకుంటే ఎస్‌సీపీసీఆర్, ఎన్‌సీపీసీఆర్‌కు అప్పీలు చేసుకోవచ్చు

**సెక్షన్ 33**

- జాతీయ సలహా సంఘం
- గరిష్ఠ సభ్యుల సంఖ్య - 15
- వీరిలో 1 చైర్మన్, 1 వైస్ చైర్మన్ ఉంటారు
- మిగిలిన 13లో 50 శాతం మహిళలు అంటే సుమారు ఆరుగురు
- 13 మందిలో 1- ఉపాధ్యాయ విద్య, 1- పూర్వ ప్రాథమిక విద్య, 1- ప్రత్యేక అవసరాల పిల్లల విద్య, 10- ప్రాథమిక విద్య నుంచి ఎంపిక చేస్తారు

**సెక్షన్ 34**

- రాష్ట్ర సలహా సంఘం (రిఫర్ సెక్షన్ 33)

**అధ్యాయం -7**

**ఇతర నిబంధనలు**

సెక్షన్ 35

- ఈ చట్టంలోని నిబంధనలు అమలుకు సరిపోతాయని భావించిన సందర్భంలో కేంద్రం - రాష్ట్రాలకు, రాష్ట్రం - స్థానికేతరులకు, స్థానికులు - పాఠశాలలకు, ఎస్ఎంసీలకు నిర్దేశాలు జారీచేస్తారు.

సెక్షన్ 36

- విచారణకు నియమించిన అధికారులు తప్ప ఇతరులు జోక్యం చేసుకోకూడదు

సెక్షన్ 37

- ఇది ప్రజలకు మంచి చేసే చట్టం కాబట్టి దీనికి వ్యతిరేకంగా కోర్టులో కేసులు నమోదు చేయరాదు

సెక్షన్ 38

- ఈ చట్టంలో ఒక నిబంధన చేర్చాలన్నా.. లేదా తొలగించాలన్న పార్లమెంట్ ఉభయసభల అనుమతి తప్పనిసరి
- ఈ చట్టం వరుస సంఖ్య 35/2009
- భారతదేశ 60వ సంవత్సర పార్లమెంట్ దీనికి చట్ట రూపం కల్పించింది

**షెడ్యూల్**

2 (M) షెడ్యూల్

ఉపాధ్యాయ విద్యార్థుల నిష్పత్తి 1-5వ తరగతి

- ఎల్లప్పుడూ 1:30 ని పాటించాలి
- మొదటి 60 మంది విద్యార్థులకు ఇద్దరు (2) ఉపాధ్యాయులు
- 61-90 వరకు ముగ్గురు ఉపాధ్యాయులు
- 91-120 వరకు నలుగురు, 121-200 వరకు ఐదుగురు ఉపాధ్యాయులు, 150 ఆపై విద్యార్థులకు శాశ్వత హెడ్‌మాస్టర్
- 200 ఆపై విద్యార్థులకు 1:40 ని అనుసరిస్తారు.

**పనిదినాలు**

- 200 రోజులు / 800 గంటలు
- 6-8 తరగతి
- 1:35 ని అనుసరించాలి
- ప్రతిఒక సబ్జెక్ట్‌కు ఒక ఉపాధ్యాయుడు
- పీఈటీ, కళా, ఆరోగ్యం మొదలైన విద్యలకు పార్ట్‌టైం ఉపాధ్యాయులు, 100 ఆపై విద్యార్థులకు శాశ్వత హెడ్‌మాస్టర్ ఉండాలి

**పనిదినాలు**

- 200 రోజులు /1000 గంటలు
- ఉపాధ్యాయులకు వారానికి ప్రిపరేషన్‌తో కలిపి 45 గంటలు

**ఇన్ఫర్మేషన్ కమ్యూనికేషన్ టెక్నాలజీ**

- నిలవచేయగల, నియంత్రించగల, సృష్టించగల, విస్తరింపచేయగల, భావప్రసారం చేయగలిగిన సాంకేతిక వనరుల సముదాయాన్నే ఐసీటీ (ICT) అంటారు
- ప్రసారాలు రెండు రకాలు

1. ప్రత్యక్ష ప్రసారం (లైవ్) - నేరుగా సంఘటనా స్థలం నుంచే ప్రసారం చేయబడతాయి
2. ముందుగానే రికార్డు చేసినవి (రికార్డెడ్) - ప్రణాళికలను రూపొందించుకొని వీటికి సాంకేతికతను చేర్చి ఎన్నిసార్లు అయినా ప్రదర్శించగలిగే ప్రసారాలు

**ప్రసార నియమాల ఆధారంగా**

ఐసీటీ వనరుల వర్గీకరణ

- రేడియో, టేప్‌రికార్డర్, టీవీ, మొబైల్, కంప్యూటర్

1. రేడియో - ఏకముఖ ప్రసార వ్యవస్థ, ఆడియో మాత్రమే, శాటిలైట్ ద్వారా ప్రసారాలు, ప్రసారాలను గ్రహించడానికి ముందుగా నిక్షిప్తం చేసిన వ్యవస్థ ఉంటుంది. యూజర్ నియంత్రణ/కంట్రోల్ కాదు. వాయిస్ రికగ్నిషన్, రికార్డింగ్ సాధ్యం కాదు
2. టేప్‌రికార్డ్ - ఏకముఖ ప్రసార వ్యవస్థ, ఆడియో మాత్రమే, టేపులు అవసరం, ముందుగానే నిక్షిప్తం చేసిన వ్యవస్థ, యూజర్ కంట్రోల్, వాయిస్ రికార్డింగ్ సాధ్యం, రికగ్నిషన్ కాదు.
3. టెలివిజన్ - ఏకముఖ ప్రసారవ్యవస్థ, ఆడియో & వీడియో ఉంటుంది. శాటిలైట్ ద్వారా ప్రసారాలు, తరంగాలను గ్రహించడానికి యాంటెనా లేదా డీటీహెచ్ లేదా సెట్‌టాప్ బాక్స్ అవసరం, యూజర్ కంట్రోల్ కాదు, వాయిస్ రికగ్నిషన్, రికార్డింగ్ సాధ్యం కాదు. ఆండ్రాయిడ్ టీవీల్లో వాయిస్ రికగ్నిషన్ సాధ్యపడుతుంది
4. మొబైల్ - టూ వే ట్రాన్స్‌మిషన్/ ద్విముఖ ప్రసార వ్యవస్థ

- ఆడియో, వీడియో, డాటా
- మేగ్నటిక్ టేపుల ద్వారా ప్రసారం
- సమాచారం గ్రహించడానికి ఐఎస్‌పీ (ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్) అవసరం
- యూజర్ కంట్రోల్, వాయిస్ రికగ్నిషన్, రికార్డింగ్ కూడా సాధ్యం

**5. కంప్యూటర్**

- ద్విముఖ ప్రసార వ్యవస్థ
- ఆడియో, వీడియో, డాటా
- ఆప్టికల్, ఫైబర్ ద్వారా ప్రసారాలు
- తరంగాలను గ్రహించడానికి, సాఫ్ట్‌వేర్స్ అవసరం
- యూజర్ కంట్రోల్
- వాయిస్ రికగ్నిషన్, రికార్డింగ్


**దుర్గాప్రసాద్**
**సీనియర్ ఫ్యాకల్టీ, ఏకేఆర్ స్టడీ సర్కిల్, వికారాబాద్**


**విద్య, ఉద్యోగ సమాచారం**

## హడ్కోలో...

**హౌసింగ్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (హడ్కో)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- మొత్తం ఖాళీలు: 66
- పోస్టులు: సీనియర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, ఏజీఎం, సీనియర్ మేనేజర్, ట్రెయినీ ఆఫీసర్ తదితరాలు
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: ఆగస్టు 11
- వెబ్‌సైట్: https://hudco.org.in

## ఐటీబీపీఎఫ్‌లో..

**ఇండో-టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్ (ఐటీబీపీఎఫ్)లో కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదలైంది.**

- మొత్తం ఖాళీలు: 202
- పోస్టులు: కానిస్టేబుల్ (పయనీర్) (గ్రూప్ సీ నాన్ మినిస్టీరియల్)
- విభాగాలు: కార్పెంటర్, ప్లంబర్, మేషన్, ఎలక్ట్రీషియన్
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: ఆగస్టు 12
- వెబ్‌సైట్: https://recruitment.itbpolice.nic.in

## రైట్స్ లిమిటెడ్‌లో...

**ప్రభుత్వ సంస్థ రైట్స్ లిమిటెడ్‌లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- మొత్తం ఖాళీలు: 24
- పోస్టులు: జనరల్ మేనేజర్, ఏడీజీఎం, రెసిడెంట్ ఇంజినీర్, సెక్టార్ ఎక్స్‌పర్ట్, సైట్ ఇంజినీర్ తదితరాలు
- అర్హతలు, ఎంపిక తదితరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- ఎంపిక: ఇంటర్వ్యూ, రాతపరీక్ష ద్వారా
- దరఖాస్తు: వెబ్‌సైట్‌లో
- వెబ్‌సైట్: www.rites.com

## ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం

- డీఎస్సీ : మ్యాథ్స్ మెథడ్, పాలిటీ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# అజ్మీర్ సూఫీ తత్వాన్ని ప్రచారం చేసింది ఎవరు ?

**జూలై 21 తరువాయి**



**డీఎస్సీ, ఎస్‌జీటీ ప్రత్యేకం**
**ప్రాక్టీస్ టెస్ట్**

### ఫిజికల్ సైన్స్

**143. కింది వాక్యాలను పరిశీలించి అసత్య వాక్యాలను తెలిపిన వారిని గుర్తించండి.**
జగతి - భూమి నుంచి ఉత్పత్తి అయ్యే తరంగాలను భూకంప తరంగాలు అంటారు
జీవిత - భూకంప తీవ్రతను కొలవడానికి ఉపయోగించే పరికరం - భూకంపలేఖిని
1) జగతి 2) జీవిత
3) 1, 2 4) ఏదీకాదు

**144. ఆవేశం కలిగిఉన్న వస్తువు నుంచి భూమికి ఆవేశాలను బదిలీ చేసే ప్రక్రియను ఏమంటారు?**
1) ఎర్తింగ్ 2) షార్ట్ సర్క్యూట్
3) విద్యుత్ ఘాతం 4) ఏదీకాదు

**145. కింది వాటిలో సరైనది గుర్తించండి.**
ఎ. పిడుగులు ఏర్పడే ప్రక్రియను విద్యుత్ ఉత్సర్గం అంటారు
బి. ఆకాశంలో మెరుపులు ఏర్పడినప్పుడు వచ్చే ధ్వనిని ఉరుము అంటారు
సి. భూ అంతర్భాగంలో వచ్చే భూకంపాలను సునామి అంటారు
1) ఎ, బి 2) బి, సి
3) ఎ, సి 4) ఎ, బి, సి

**146. కింది వాటిలో సరికానిది గుర్తించండి.**
ఎ. భూకంపం సంభవించినప్పుడు సమయాన్ని గుర్తించేది భూకంపదర్శిని
బి. సముద్రాల అడుగుభాగంలో వచ్చే భూకంపాలను సునామి అంటారు
సి. భూమిలోపల ఉన్న పలకల కదలిక వల్ల భూ ఉపరితలంపై ఈ పలకలకు దరిదాపుల్లో ఉండే బలహీన ప్రాంతాలను సెస్మిక్ లేదా భూకంప ప్రభావిత ప్రాంతాలు అంటారు
1) ఎ, బి 2) బి, సి
3) ఎ, సి 4) ఎ, బి, సి

**147. కింది వాక్యాలను పరిశీలించి ఎవరు సత్యాన్ని తెలిపారో గుర్తించండి.**
శ్రావణి - సజాతి ఆవేశాలు ఆకర్షించుకుంటాయి
రమణి - వస్తువులను ఒకదానితో ఒకటి రుద్దినప్పుడు వెలువడే విద్యుత్ ఆవేశాలు స్థిర ఆవేశాలు
1) శ్రావణి 2) రమణి
3) 1, 2 4) పైవేవీ కావు

**148. కింది వాటిలో అసత్యవాక్యాలను గుర్తించండి.**
1. ఆవేశాలు స్థిరంగా ఉన్నప్పుడు ప్రవాహ విద్యుత్‌గా మారుతుంది
2. విద్యుద్దర్శిని ద్వారా వస్తువు ఆవేశం కలిగి ఉంది అని తెలుసుకోవచ్చు
1) 1 2) 2
3) 1, 2 4) పైవేవీ కావు

**149. కింది వాటిలో సరైనది గుర్తించండి.**
ఎ. తటి ద్వాహకం పిగుడుల నుంచి భవనాలను రక్షిస్తుంది
బి. మేఘాల మధ్య జరిగే ఉత్సర్గం వల్ల మెరుపులు ఏర్పడతాయి
సి. మెరుపులు, పిడుగుల వల్ల ఆస్తినష్టం కలుగదు
1) ఎ, బి 2) బి, సి
3) ఎ, సి 4) ఎ, బి, సి

**150. కింది వాక్యాలను పరిశీలించండి.**
భావన (ఎ) - ఆవేశం కలిగిన వస్తువును చేతితో తాకినప్పుడు ఆవేశం కోల్పోతుంది
కారణం (ఆర్) - ఆవేశాలు శరీరం ద్వారా భూమిని చేరుతాయి
1) (ఎ), (ఆర్)లు సత్యాలు, (ఎ) (ఆర్)కు సరైన కారణం
2) (ఎ), (ఆర్)లు సత్యాలు, (ఎ) (ఆర్)కు సరైన కారణం కాదు
3) (ఎ) సత్యం, (ఆర్) అసత్యం
4) (ఎ) అసత్యం, (ఆర్) సత్యం

**151. కింది వాటిలో ఒక పదార్థం ఆవేశం సందర్భాలు ఏవి?**
ఎ. పదార్థం రాపిడిలో ఉన్నప్పుడు
బి. ఒక పదార్థం వద్దకు మరో ఆవేశం ఉన్న పదార్థాన్ని దగ్గరగా తెచ్చినప్పుడు
సి. ఆవేశం లేని వస్తువుకు, వాహకం ద్వారా ఆవేశపరిచినప్పుడు
1) ఎ, బి 2) బి, సి
3) ఎ, సి 4) ఎ, బి, సి

**152. కింది వాటిలో సరైనది గుర్తించండి.**
ఎ. వస్తువు ఆవేశాన్ని గుర్తించడానికి విద్యుద్దర్శినిని ఉపయోగిస్తారు
బి. ఉన్ని వస్త్రంతో రుద్దిన బెలూన్, ఉన్ని వస్త్రంతో రుద్దిన మరో బెలూన్‌ను ఆకర్షించింది
సి. ఒక పాలిథిన్ కాగితంతో రుద్దిన రీఫిల్‌కు, పాలిథిన్ కాగితంతో రుద్దిన మరో రీఫిల్‌ను వికర్షించింది
1) ఎ, బి 2) బి, సి
3) ఎ, సి 4) ఎ, బి, సి

### సోషల్ స్టడీస్

**153. చిత్తుపటం ప్రధాన లోపం?**
1) ఆకారం స్పష్టంగా ఉండదు
2) వాస్తవ దూరం తెలియదు
3) ప్రయాణ మార్గం తెలుసుకోవచ్చు
4) ప్రదేశాలను గుర్తించలేము

**154. ఒక రోజు గరిష్ఠ, కనిష్ఠ ఉష్ణోగ్రతలు కొలవడానికి ఉపయోగించే థర్మామీటర్?**
1) క్లినికల్ థర్మామీటర్
2) సిక్స్ థర్మామీటర్
3) గెలీలియో థర్మామీటర్
4) విద్యుత్ థర్మామీటర్

**155. గ్రామ పెద్దగా 'పట్లా'కి అధికారం మంజూరు చేసే మండలిలో సభ్యులు?**
1) గోండు పురుషులు
2) గోండు పురుషులు, స్త్రీలు
3) గోండు గ్రామపెద్దలు
4) గోండు కుటుంబాల పురుష యజమానులు

**156. మహాజనపద కాలం నాటి 'భర్తుకా' అంటే?**
1) గ్రామాధికారి
2) వ్యవసాయదారుడు
3) కూలీ పనివాళ్లు
4) సైనికులు

**157. ప్రజల్లో ధర్మప్రచారం చేయడానికి అశోకుడు నియమించిన అధికారులు?**
1) ధర్మమహామాత్రులు
2) రాజామంత్రులు
3) ధర్మ రాయబారులు
4) ఎవరూకాదు

**158. కర్ణాటకలోని బళ్లారిలో లభించిన మ్యాకదోని శాసనం ఏ రాజు కాలానికి చెందింది?**
1) యజ్ఞశ్రీ శాతకర్ణి
2) గౌతమీపుత్ర శాతకర్ణి
3) శ్రీపులోమావి
4) వశిష్టపుత్ర పులోమావి

**159. జైసల్మేర్, బికనీర్, జోధ్‌పూర్ ముఖ్య పట్టణాలుగా ఎదగడానికి కారణం?**
1) ఈ ప్రాంతాల నుంచి సాగునీటి కాలువ నిర్మించడం
2) ఇక్కడ కోటలు, దేవాలయాలు ఉండటం
3) ఇవి వర్తకులు ప్రయాణించే మార్గంలో ఉండటం
4) ఇక్కడ వెండి, మార్బుల్ గనులు ఉండటం

**160. విదేశీ యాత్రికులు థార్ ఎడారిని సందర్శించడానికి కారణం?**
1) ఇక్కడ ఎడారి అందాలు ఆస్వాదించడానికి
2) ఇక్కడి వాతావరణం ఆస్వాదించడానికి
3) ఇక్కడ ప్రజల వైవిధ్యం చూడటానికి
4) ఇక్కడ వైద్యం చేయించుకోడానికి

**161. మహారాష్ట్రలో భక్తి ఉద్యమాన్ని వ్యాప్తి చేసిన అంటరాని మహర్ వంశస్థులు?**
1) ఏక్‌నాథ్ 2) జ్ఞానేశ్వర్
3) తుకారాం
4) చోఖామేలుని కుటుంబం

**162. అజ్మీర్ సూఫీ తత్వాన్ని ప్రచారం చేసింది?**
1) బాబా ఫరీద్
2) నిజాముద్దీన్ ఔలియా
3) బందానవాజ్
4) మొయినుద్దీన్ చిస్తీ

**163. వీరశైవం బోధించిన అంశం?**
1) స్త్రీలపై వివక్ష చూపించరాదు
2) విగ్రహారాధన వ్యతిరేకించాలి
3) కుల వ్యవస్థ పాటించాలి
4) అన్ని క్రతువులు వ్యతిరేకించాలి

**164. కింది వాటిలో సరికాని వాక్యం?**
1) ప్రజలు మాట్లాడేది భాష
2) ప్రజలు రాసేది లిపి
3) ఒక భాషా పదాలు ఏ లిపిలోనైనా రాయవచ్చు
4) ఒక భాషా పదాలు వేరే భాషలోకి చేరవు

**165. దక్షిణ భారతదేశంలో ప్రాచీన కాలంలో రాయడానికి ఉపయోగించిన సాధనాలు?**
1) కాగితం, ఘంటం
2) తాటాకులు, ఘంటం
3) జంతుచర్మం, ఘంటం
4) చెక్క, ఘంటం

**166. మొహెంజోదారోలో నిర్మించిన మహాస్నాన ఘట్టం కొలతలు?**
1) 8.8 మీ x 5 మీ.
2) 9.8 మీ x 6 మీ
3) 10.8 మీ x 6.4 మీ
4) 11.8 మీ x 7 మీ

**167. నాలాగిరి అనే ఏనుగును బుద్ధుడు శాంతింపజేసే దృశ్యం కలిగిన శిల్పం ఎక్కడ ఉంది?**
1) అమరావతి 2) కనగనహళ్లి
3) సాంచి 4) నాగార్జున కొండ

**168. అశోకుడి గురించి సరికాని వాక్యం?**
1) ధర్మ ప్రచారం కోసం ధర్మ మహామాత్రులను నియమించాడు
2) అశోకుడు కళింగ యుద్ధం తర్వాత జైన మతాన్ని స్వీకరించాడు
3) అశోకుడు దేవతాపూజలను, బలులను వద్దన్నాడు
4) రాళ్లపైన శాసనాలను చెక్కించిన మొదటిరాజు

**169. సింధూనాగరికతకు సంబంధించి సరైనది గుర్తించండి?**
1) వీరు పశుపతిని, అమ్మతల్లిని ఆరాధించారు
2) వీరు రావిచెట్టును పూజించారు
3) వీరిది పట్టణ నాగరికత
4) పైవన్నీ సరైనవే

**170. పశుపోషకులను మహారాష్ట్రలో ఏమని పిలుస్తారు?**
1) కురుబ 2) ధంగర్
3) కురుమ 4) గొల్ల

**171. సూర్యుని కిరణాలు ఏ రోజున భూమధ్యరేఖపై నిలువుగా పడతాయి?**
1) మార్చి 21 2) సెప్టెంబర్ 23
3) డిసెంబర్ 22 4) జూన్ 21

**172. భూమి అక్షం ధ్రువ నక్షత్రంవైపు వంగి తిరగడానికి గల పేరు?**
1) పొలారిటీ ఆఫ్ ఎర్త్
2) పొలారిటీ ఆఫ్ ఏక్సిస్
3) పొలారిటీ ఆఫ్ ఎర్త్ ఆర్బిట్
4) పొలారిటీ ఆఫ్ ఈక్వేటర్

**173. ఒక పటంలో 2 పట్టణాల మధ్యదూరం 6.5 CM గా చూపించారు. (CM=200km) అయితే ఆ రెండు పట్టణాల మధ్య వాస్తవ దూరం ఎంత?**
1) 1000 కి.మీ 2) 1200 కి.మీ
3) 1300 కి.మీ 4) 1250 కి.మీ

**174. 1000 మీటర్ల ఎత్తుకు వెళ్తే ఎంత ఉష్ణోగ్రత తగ్గుతుంది?**
1) 1 డిగ్రీల సెల్సియస్
2) 3 డిగ్రీల సెల్సియస్
3) 6 డిగ్రీల సెల్సియస్
4) 6.8 డిగ్రీల సెల్సియస్

**జవాబులు**

| | | | |
|---|---|---|---|
| 143.4 | 144.2 | 145.1 | 146.4 |
| 147.2 | 148.1 | 149.1 | 149.1 |
| 150.1 | 151.4 | 152.3 | 153.2 |
| 154.2 | 155.4 | 156.3 | 157.1 |
| 158.3 | 159.3 | 160.3 | 161.4 |
| 162.4 | 163.3 | 164.4 | 165.2 |
| 166.4 | 167.1 | 168.2 | 169.4 |
| 170.2 | 171.2 | 172.2 | 173.3 |
| 174.3 | | | |


ప్రాక్టీస్ బిట్స్ రూపొందించిన వారు
సైన్స్ - ఢిల్లీబాబు
సోషల్ - కళ్యాణ్ గౌడ్
ఏకేఆర్ స్టడీ సర్కిల్, వికారాబాద్